బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అభిషేక్ శర్మ

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా నేడు జరగనున్న టాటా ఐపిఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆటగాడు అభిషేక్ శర్మతో పాటు ఇతర సభ్యులు బల్కంపేట లోని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంను దర్శించుకున్నారు.మ్యాచ్‌కు ముందు విజయాన్ని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు సమాచారం. దేవాలయంలో సంప్రదాయరీతిలో పూజలు చేసి, జట్టు విజయానికి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరి ఆటగాళ్లను చూసేందుకు ఆసక్తి చూపారు. నేటి మ్యాచ్‌పై అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. రెండు జట్లు బలంగా ఉండటంతో పోటీ ఉత్కంఠభరితంగా సాగుతుందని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అభిషేక్ శర్మ

హైదరాబాద్ వార్త

పర్మిషన్ ఇచ్చి వదిలేయొద్దు..

-టౌన్"ప్లాన్ "ప్రకారమే నిర్మాణాలు జరగాలి
-డీవియేషన్స్ ఉంటే ఓసి తిరస్కరణ
-నిర్మాణదారులకు జరిమానాలు..భవనాలు సీజ్
-ఉల్లంఘనలను తొలిదశలో గుర్తించేలా ప్రత్యేక బృందాలు
-కఠిన చర్యలకు సిఎంసి, ఎంఎంసి, జిహెచ్ఎంసి సిద్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
జిహెచ్ఎంసి,సిఎంసి,ఎంఎంసి మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో కొత్తగా అనుమతులు తీసుకుని నిర్మితమవుతున్న భవన నిర్మాణ ప్రక్రియల్లో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. కేవలం అనుమతి ఇచ్చి వదిలేయకుండా .. జారీ చేసిన అనుమతి ప్రకారం భవన నిర్మాణం జరుగుతుందా? లేక బిల్డర్, యజమాని ఇష్టారాజ్యంగా సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారా? అన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలో గుర్తించి, అవసరమైతే ప్రాథమిక దశలోనే నిర్మాణాలను నిలిపివేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలోనే ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ సృజన బిల్డర్లతో ప్రత్యేకంగా ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎట్టి పరిస్థితుల్లో మంజూరు చేసిన ప్లాన్, పర్మిషన్ల ప్రకారమే నిర్మాణం జరగాలని, నిర్మాణంలో ఎలాంటి డీవియేషన్స్ ఉన్నా, అక్యుపెన్సీ సర్టిఫికెట్ రిలీజ్ చేసేదే లేదని తేల్చి చెప్పారు. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా ఆమె ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం దరఖాస్తులను పరిశీలించి, సైటును విజిట్ చేసి నిర్మాణ అనుమతులు జారీ చేసి, తమ పనైపోయిందని భావించకుండా అనుమతులు జారీ చేసిన తర్వాతే అసలు పని మొదలవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సిబ్బందికి ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి కూడా కొత్తగా జరుగుతున్న నిర్మాణాల్లో ప్రాథమిక దశలోనే డీవియేషన్స్ గుర్తించి, డీవియేషన్స్ గుర్తించి, అవసరమైతే నిర్మాణాన్ని నిలిపివేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు రెండు రోజుల క్రితం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రాథమిక దశలోనే గుర్తించేలా...

అనుమతులు జారీ చేసిన తర్వాత రూల్స్ ప్రకారమే భవనాల నిర్మాణం జరుగుతుందా? లేదా? అన్న విషయంపై తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా జోన్ల వారీగా బృందాలను కూడా ఏర్పాటు చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. నిర్మాణ పనులు ప్రారంభమై మధ్య స్థాయికి చేరిన వెంటనే తనిఖీలు నిర్వహించి, తీసుకున్న అనుమతుల ప్రకారం భవన నిర్మాణం జరుగుతుందా? లేదా? అన్న విషయాన్ని నేరుగా తనిఖీ చేసి, డీవియేషన్స్ ఉంటే, ఆ భవనాన్ని నిర్మిస్తున్న బిల్డర్, యజమానికి జరిమానాలు విధించటంతో పాటు ఆ భవనాన్ని సీజ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు.అలాగే కొత్తగా నిర్మితమైయ్యే భవనాలకు కరెంటు, వాటర్ కనెక్షన్ల మంజూరీ కోసం అక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను ఖచ్చితం చేయాలని మున్సిపల్ అధికారులు యోచిస్తున్నట్లు తెలుస్తుంది. సిటీలో ఉన్న చాలా వరకు అక్రమ నిర్మాణాలతో పాటు పది శాతం కన్నా ఎక్కువ, ఏకంగా 40 శాతం నుంచి 50 శాతం వరకు కూడా డీవియేషన్స్ ఉన్న భవనాలకు అక్యుపెన్సీ సర్టిఫికెట్లు లేకుండానే వాటర్, కరెంటు కనెక్షన్లు అడ్డదారిలో మంజూరవుతున్నాయి. ఈ విషయాన్ని 2012, 2013 మధ్య కాలంలో గుర్తించిన అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ టి. కృష్ణబాబు అక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా వాటర్, కరెంటు కనెక్షన్ మంజూరు చేయరాదంటూ జల మండలి, విద్యుత్ శాఖలకు లేఖలు కూడా రాసినా, జలమండలి, విద్యుత్ శాఖలు ఎక్కడా కూడా అమలు చేయకపోవటంతోనే అడ్డదారిలో వాటర్, కరెంట్ కనెక్షన్లు మంజూరవుతుండటంతో భవన నిర్మాణ యజమానులు అక్యుపెన్సీ సర్టిఫికెట్ పై పట్టించుకోవటం లేదని తెల్సింది. ఇపుడు మరోసారి కోర్ అర్బన్ రీజియన్ లో కొత్తగా నిర్మిస్తున్న భవనాలకు అక్యుపెన్సీ సర్టిఫికెట్ మస్టుగా చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.

శాస్తిపురం ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

-రూ.71కోట్లతో ఆర్ఓబి నిర్మాణం ..ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర

అత్తాపూర్ ఏప్రిల్ 17,ప్రభాతవార్త : నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమైన చోట్ల ఫ్లైఓవర్‌ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపెట వేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. శాస్తిపురంలో 71 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆర్ఓబిని జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. శాస్తిపురం 4 లైన్ లలో ఫ్లైఓవర్‌ను జిహెచ్ఎంసి ,సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఎన్నో ఎళ్లగా పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్ పల్లి, ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం కానుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎన్నో ఎళ్లగా పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్ నిర్మాణలను పూర్తి చేయడంతో పాటు మరిన్ని నూతన ఫ్లైఓవర్‌లను నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తామని నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ ఎక్కువ అవ్వతుండడంతో ఫ్లైఓవర్‌ల నిర్మాణలతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడోచ్చని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడం వల్ల శాస్త్రిపురం-ఫలక్ నుమా మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందని నిర్ణీత సమయంలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసినందుకు అధికారులను అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ప్రభుత్వానికి మరియు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లక్ష స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలి

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అదపు కమిషనర్ శంకరయ్య తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
జిహెచ్ఎంసి పరిధిలో కొత్తగా లక్ష స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో యు.సి.డి అదనపు కమిషనర్ శంకరయ్య, 30 మంది ప్రాజెక్ట్ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...99 డేస్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి సర్కిల్ లోని ప్రాజెక్టు అధికారి 10 వేల కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) 250 మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ మాసంలో ప్రతి ఆర్.పి 100 కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు.

కొండాపూర్‌లో డ్రగ్స్ కలకలం
-ఇద్దరు నిందితుల అరెస్ట్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త
నగరంలోని కొండాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఎక్సైజ్,ఎస్‌టీఎఫ్ బీ టీం నిర్వహించిన ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టేసి వారి వద్ద నుంచి 6.09 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. కొండాపూర్ ఎక్సైజ్ సీఐ భిక్షరెడ్డి, ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో మాధవహిల్ స్టేట్ ప్రాంతంలో నిందితులను పట్టుకున్నారు. కాగా నిందితులను విచారించగా డ్రగ్స్‌ను విజయవాడ నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మురళి అనే వ్యక్తిని ప్రధాన సరఫరాదారుగా అధికారులు గుర్తించారు. కాగా మురళి అనే వ్యక్తి వికాస్, భరత్ చౌదరి అనే నిందితులకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ముగ్గురిపై కేసులు నమోదు చేవారు. ఇంటీరియల్ డిజైన్ వ్యాపారం ముసుగులో ఈ ముఠా అక్రమ దందా సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లగ్జరీ కార్లలో తిరుగుతూ నగరంలోని అవసరమైన వారికి క్షణాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. గ్రాముకు సుమారు 5వేల చొప్పున డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. అరెస్టేసిన నిందితులను కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో పోలీసుల మాక్ డ్రిల్

ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో మాక్ డ్రిల్‌లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్ స్క్వాడ్ బృందం సభ్యులు

ఉప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో శుక్రవారం పోలీసులు, మెట్రో అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మెట్రో అధికారులు బాంబు ఉందని హెచ్చరికలో మాక్ డ్రిల్ చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పోలీసులు హడావిడి ఒక వైపు, మెట్రో అధికారుల ఉరుకులు, పరుగులతో కొంత సేపు ఉద్రిక్తత నెలకొంది. ప్రయాణికులు కూడా ఏమి జరుగుతుందో తెలియక అందోళన చెందారు. ఉప్పల్ ఎస్ఐ మాధవరెడ్డి, వినయ్ ఇతర అధికారులు స్టేషన్‌లో బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. సుమారు గంటసేపు తనిఖీల అనంతరం పోలీసులు మాక్ డ్రిల్ చేసినట్లు ప్రకటించారు. మెట్రో స్టేషన్ భద్రత కోసమే మాక్ డ్రిల్ చేపట్టినట్లు మెట్రో అధికారులు తెలిపారు.

పనులు ఇలా.. దాటెదెలా..?

కాలువపై ఏర్పాటుచేసిన కర్రలపై పాఠశాల విద్యార్థినిని చేతుల్లో ఎత్తుకొని దాటిస్తున్న దృశ్యం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః
ఇదేదో లంకల్లో, మరేదైన మారుమూల పల్లెల్లో అనుకుంటున్నారా..! సాక్షాత్తు నగరానికి తలమానికమైన బంజారాహిల్స్‌లోని దేవరకొండ బస్తీలోని ప్రజలు ఎదుర్కొంటున్న దృశ్యాలు.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 5లోని దేవరకొండ బస్తీలో నాలా విస్తరణాభివృద్ధి పనులు ప్రారంభించారు. పనులు కొనసాగు..తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల పిల్లలు, చిన్నారులు ఇళ్ల ముందు ఆడుకొనే పరిస్థితి లేకుండా పోయింది. పాఠశాలలకు వెళ్లే పిల్ల లను ఇలా కాలువపైన తాత్కాలికంగా ఏర్పాటుచేసిన చెక్కలపై నుంచి దాటించడమే కాకుండా ఇంట్లోకి తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు కాలువపై ఏర్పాటుచేసుకున్న కర్రల మీది నుంచి దాటించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మాజీ మంత్రి, ప్రస్తుత ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ నివాసానికి అత్యంత సమీపంలో ఉండే బస్తీలో ఇలాంటి సమస్య ఉండటం గమనార్హం. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా మేల్కొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సమయానికి స్పందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు
- సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జోయల్ డేవిస్.

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః
సమయానికి స్పందించి రోగిని ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలను కాపడవచ్చని ట్రాఫిక్ విభాగ సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్ అన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ జోన్‌లోని అపోలో ఆసుపత్రిలో అంబులెన్స్ డ్రైవర్స్, వాలంటీర్స్, కమ్యూనిటీ మెంబర్స్ తదితరులకు 'గోల్డెన్ అవర్' ప్రాముక్యతను వివరించారు. ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలు చాలా కీలకమైన సమయం అన్నారు. ఈ సమయంలో సరైన వైద్య సాయం అందిస్తే ప్రాణాపాయంలో ఉన్న వారిని రక్షించవచ్చని అన్నారు. గుండె ఆగిన సమయంలో స్వర్ణ 10 నిమిషాలు అని పిలుస్తారని, ఆ సమయంలో సీపీఆర్ ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్ చేసే విధానాన్ని వారందరికి అక్కడ ప్రత్యక్షంగా చూపారు. గోల్డెన్ అవర్‌లో స్పందించి సాయం చేసే వ్యక్తులకు ప్రభుత్వం రాహ్-వీర్ కింద రూ. 25వేలు నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా రహదారి బద్రతా అంశాలను ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ కాజల్ సింగ్ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో అప్రమత్తతతో ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. కార్యక్రమంలో అదనపుడీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, జూబ్లీహిల్స్ జోన్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్, టిటిఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ ఇతర సిబ్బందితోపాలు ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సౌజన్య, టిటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్
-239 మంది రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులు
-35 మందికి గాంధీ డీఅడిక్షన్ కేంద్రంలో చికిత్స

సికింద్రాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:
హైదరాబాద్ నగరాన్ని మాదకద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ స్పష్టం తెలిపారు.సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలోని డీఅడిక్షన్ కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఇటీవల టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన డ్రగ్ టెస్టుల్లో పాజిటివ్ వచ్చిన రౌడీ షీటర్లతో నేరుగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని, వ్యసనం నుండి బయటపడటానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడికి వచ్చిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాధితులకు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. అనంతరం వైద్యులతో సమావేశమై, కౌన్సెలింగ్ ప్రక్రియ, చికిత్స అందిస్తున్న తీరును ఆడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచామని, ఇందులో భాగంగా 239 మంది రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించగా, 188 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం 35 మంది గాంధీ డీఅడిక్షన్ కేంద్రంలో చికిత్స పొందుతుండగా, మిగతా వారికి ఇతర కేంద్రాల్లో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నామని తెలిపారు. వారం కిందట ప్రారంభమైన ఈ 15 రోజుల ప్రత్యేక కౌన్సెలింగ్ ప్రక్రియ, చికిత్స ద్వారా వారిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అత్యాధునిక డ్రగ్ డిటెక్షన్ కిట్లు అందుబాటులో ఉంచామని వివరించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులకు, ముఖ్యంగా యువతకు కచ్చితంగా డ్రగ్ టెస్టులు నిర్వహించాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించామని వెల్లడించారు. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య ప్రతిపాదనలతో రాష్ట్రవ్యాప్తంగా 35 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు కావడం దేశానికే ఆదర్శమని ఆయన కొనియాడారు. ఇది తెలంగాణ ప్రభుత్వ చారిత్రక నిర్ణయమని, దేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున 35 చోట్ల డీ ఆడిక్షన్ కేంద్రాలు లేవన్నారు. ఈ కేంద్రాల వల్ల ఎంతో మంది డ్రగ్స్ వ్యసనపరులకు విముక్తి కలుగుతుందని చెప్పారు. ఒకవైపు బాధితులను వ్యసనం నుండి విముక్తులను చేస్తూనే, మరోవైపు డ్రగ్స్ విక్రేతలపై ఉక్కుపాదం మోపుతామని, నిందితులపై హిస్టరీ షీట్లు తెరిచి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మళ్లీ ఇదే కేసుల్లో దొరికితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. నగరంలో డ్రగ్స్ నియంత్రణకు హెచ్న్యూ విభాగం అద్భుతమైన పనితీరు కనబరుస్తోందన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసులతో సహకరించాలని పిలుపునిచ్చారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి నేతృత్వంలోని వైద్య బృందం, పోలీస్ విభాగం సమన్వయంతో పనిచేయడం శుభపరిణామమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎన్. వాణి , సైకియాట్రీ హెచ్ఓడీ డాక్టర్ సురేష్, ఆర్ఎంఓలు డాక్టర్ శేషాద్రి, డాక్టర్ యుగేందర్, డాక్టర్ సరిత, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ రజిని పాల్గొన్నారు. పోలీస్ విభాగం నుండి సికింద్రాబాద్ డీసీపీ శ్రీమతి రక్షితా కృష్ణమూర్తి, టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ ప్రక్రియ, చికిత్స అందిస్తున్న తీరును ఆడిగితెలుసుకుంటున్న కమిషనర్ సజ్జనర్

తాగునీటి సమస్య పరిష్కరించకపోతే సెక్రటేరియేట్ ముట్టడి : తలసాని హెచ్చరిక

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
ప్రజల త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే సెక్రటేరియేట్‌ను ముట్టడిస్తామని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన సనత్ నగర్ పరిధిలోని సుభాష్ నగర్, కైలాష్ నగర్, సీ టైప్ క్వార్టర్స్, డీఎన్ఎం కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నా రు.ఈ సందర్భంగా ప్రజలు తీవ్ర ఎండలతో పాటు నీటి కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నా మని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి సమస్యలు ఎదురుకాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం సరిపడా నీటి సరఫరా లేక తమ అవసరాలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సనత్ నగర్, అమీర్‌పేట్ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రిజర్వాయర్ నిర్మించినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.రాష్ట్ర రాజధానిలో ప్రజలకు త్రాగునీరు అందించలేని పరిస్థితి బాధాకరమని అన్నారు. నల్లాలకు విడుదల చేయడానికి నీరు లేకపోతే, ట్యాంకర్ల ద్వారా సరఫరా ఎలా జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి రూ.5 కోట్ల నిధులు కేటాయించేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచే ప్రజలకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయని అన్నారు.ఈ పర్యటనలో వాటర్ వర్క్స్ జీఎం సతీష్, డీజీఎం ఆశిష్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, కరుణాకర్ రెడ్డి, బాలరాజ్, ఖలీల్, జమీర్, సమి ఉల్లా పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

డబుల్ బెడ్‌రూంల వద్ద 'వాణిజ్య దుకాణాలు'

10 షాపులకు వేలం .. 1.44 కోట్ల ఆదాయం
గృహ నిర్మాణ శాఖ పి.డి అశోక్ చక్రవర్తి

హైదరాబాద్,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
హైదరాబాద్ జిల్లాలో 2బిహెచ్‌కే గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన ఖాళీ వాణిజ్య దుకాణాల విక్రయానికి సంబంధించిన ఓపెన్ పబ్లిక్ వేలం, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించినట్లు గృహనిర్మాణశాఖ పిడి అశోక్‌చక్రవర్తి తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వేలం కార్యక్రమం బకారం (ఎల్‌బీనగర్), చిలకలగూడ (ధోబీఘాట్), కమలనగర్ ప్రాంతాలలో నిర్వహించబడిందని తెలిపారు. బకారం (ఎల్‌బీ నగర్)లో ఉన్న 6 దుకాణాలు అన్నీ పూర్తిగా వేలంలో విక్రయమై, పోటీదారుల నుండి మంచి స్పందన లభించింది. చిలకలగూడ (ధోబీ ఘాట్)లో ఉన్న 11 దుకాణాలలో 4 దుకాణాలు విక్రయమయ్యాయి. అయితే కమలనగర్ 2బిహెచ్‌కే కాలనీలో ఉన్న 15 దుకాణాలకు ఎలాంటి బిడ్లు రాలేదని తెలిపారు. మొత్తం 17 దుకాణాలలో 10 దుకాణాలు విక్రయమై, ..1,44,17,530 ఆదాయం సమీకరించబడిందని అత్యధికంగా చదరపు అడుగుకు ..9,400 ధర నమోదు కాగా, కనిష్ఠంగా ..7,150 ధర నమోదైందని తెలిపారు. ఈ వేలం ప్రక్రియలో మొత్తం 28 మంది బిడ్డర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా ఎమాట్లాడుతూ చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన వాణిజ్య స్థలాలను అందించడం, అలాగే గృహ సముదాయాల నిర్వహణకు స్థిరమైన ఆదాయ వనరులను కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మిగిలిపోయిన దుకాణాలను వేలం వేసేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కాంగ్రెస్‌కు మరింత బలాన్ని అందించాలి : బండి రమేష్

బండి రమేష్ ను కల్సి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మోహిత్ యూత్ నాయకులు

బేగంపేట ఏప్రిల్ 17,ప్రభాతవార్త

యువతను బలోపేతం చేయాలని,కాంగ్రెస్‌కు మరింత బలాన్ని అందించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు.శుక్రవారం తనను కల్సిన ప్రకాశం నగర్ యువజన కాంగ్రెస్ నూతన కమిటీకి బండి పై విధంగా సూచించారు.ఈ సందర్భంగా ప్రకాశం నగర్ యూత్ డివిజన్ కాంగ్రెస్ నేతలను బండి రమేష్ సన్మానించారు.ప్రకాశం నగర్ యూత్ డివిజన్ అధ్యక్షుడిగా మోహిత్ బీసా,వర్కింగ్ ప్రశిడెంట్‌గా ఎం.డి. యాసిన్,వైస్ ప్రశిడెంట్ గా రాహుల్,ముజమ్మిల్,జనరల్ సెక్రటరీగా నితిన్,సెక్రటరీగా సమీర్‌లను ఎంపిక చేసారు.వీరంతా శుక్రవారం బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహిత్ బీసా మాట్లాడుతూ పెద్దల సూచనలతో డివిజన్‌లో యూత్‌ను బలోపేతం చేస్తానన్నారు.అలాగే ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి వివరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుధాం,జయం చంద్రశేఖర్, చిరంజీవి,అరుణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ తిప్పలు.. తాళం కప్పలు!

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః

యుద్ధం నేపథ్యంలో గ్యాస్ ఇబ్బందులు ప్రత్యక్షంగా, పరోక్షంగా నగరవాసులపై చూపుతున్నాయి. ప్రధానంగా వాణిజ్య సిలండర్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. సిలండర్ లభించాలంటే గగనమవుతుంది. బ్లాక్ బార్కెట్‌లోనూ మూడింతల ధర పలుకుతుంది. కొన్ని గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద వినయోగదారులు గ్యాస్ సిలండర్లను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించిన సంఘటనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే వాణిజ్య గ్యాస్ సరఫరా చేసే ఆటోవాలాలు గ్యాస్ సిండర్లలకు ఇలా తాళం కప్పలు వేసి సిలండర్లను తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. శ్రీనగర్‌కాలనీ ప్రాంతంలో కనిపించిన దృశ్యమిది.

పద్మశాలి మహాసభ సావనీర్ పుస్తకావిష్కరణ

పద్మశాలి మహాసభ సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :

అఖిల భారత పద్మశాలి మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన సావనీర్ పుస్తకాన్ని సోలాపూర్ మేయర్ వినయ్ కొండ్యాల్‌కు శుక్రవారం మహాసభ రాష్ట్ర నాయకుడు కొక్కుల దేవేందర్ పద్మశాలి నేతృత్వంలో నాయకులు గౌరవప్రదంగా అందజేశారు. కొక్కుల దేవేందర్ పద్మశాలి మాట్లాడుతూ, పద్మశాలి సమాజం అభివృద్ధి, ఐక్యత కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సమాజ చరిత్ర, సంప్రదాయాలు, సేవా కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఈ సావనీర్ రూపొందించబడిందని పేర్కొన్నారు. మేయర్ వినయ్ కొండ్యాల్ మాట్లాడుతూ, పద్మశాలి సమాజం విద్య, వ్యాపార రంగాలలో ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. సమాజ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పద్మశాలి సంఘ నాయకులు, సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది

పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి గ్యాస్ ధరలను తగ్గించాలి

డిలిమిటేషన్ పత్రులను దగ్ధం చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

సైఫాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి గ్యాస్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపిస్తూ అనేక మంది ఆటో డ్రైవర్లు శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా డిలిమిటేషన్‌పై చూపిస్తున్న శ్రద్ధను వ్యతిరేకిస్తూ వారు డిలిమిటేషన్ ప్రతులను దగ్ధం చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకుడు వి.ఎస్.బోస్, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ పెట్రోల్, డీజీల్, ఎల్‌పిజి గ్యాస్ ధరలను ప్రభుత్వం జిఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. జిఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే ధరలు తగ్గిస్తే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ విషయాన్ని కేంద్రం పక్కన పెట్టి దక్షిణ భారతదేశ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న డి లిమిలేటన్ తీసుకురావడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఉపయోగమే గాని ప్రజలకు ఏలాంటి ప్రయోజనం చేకూరదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి, జంగయ్య, అశోక్, నర్సింహ్మా, కృష్ణ పాల్గొన్నారు.

అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పది : బండారు వరప్రసాద్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్17 ప్రభాతవార్త : అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నపూర్ణ సేవాసమితి చింతల్ కుత్బుల్లాపూర్ నిర్వాహాకులు బండారు వరప్రసాద్ గుప్తా అన్నారు. చింతల్ రంగానగర్ ప్రధాన రహదారిపై అమావాస్య సందర్భంగా ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా బండారు వరప్రసాద్ గుప్తా మాట్లాడుతూ అన్నపూర్ణ సేవాసమితి నిర్వాహాకులు అన్నదానంతో ప్రసిద్దిగా నిలుస్తున్నారని కొనియాడారు. గతకొన్ని నెలలుగా నిస్వార్థహృదయంతో అన్నదానాన్ని నిర్వహించి ప్రత్యేకత చాటుకుంటున్న అన్నపూర్ణాసేవాసమితి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి అన్నదానాలు నిరంతరం కొనసాగేలా ఒక నిర్దుష్ట విధానంద్వారా ముందుకు వెళ్లాని సూచించారు.కార్యక్రమంలో ఉమాశంకర్, రంగయ్య, సంతోశ్‌కుమార్, నక్కా ప్రకాశ్, గౌరయ్య, రాజయ్య,పున్నారెడ్డి,రూప్‌చంద్,లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత విద్య,వైద్యం అందించాలి : వేముల రామకృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లు సరే..కేంద్ర రాష్ట్ర మంత్రి వర్గంలో33 శాతం మహిళలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యార్థి జెఏసి ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ..మహిళలకు ఉచిత నిర్బంద విద్య కల్పించి, వారికి 33 శాతం చొప్పున ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం మహిళా బిల్లు కాకుండా.. చిత్తశుద్ధి ఉంటే అన్ని రంగాల్లో 33 శాతం ఇవ్వాలని, అలాగే మహిళా బిల్లులో సబ్ కోట ఏదని ఆయన ప్రశ్నించారు.'బేటి పడావో బేటి బచావో' అంటున్నారు. ఒక పూరి గురుసలు పుట్టిన భేటీ ఉన్నత విద్య చదువుకోలేక పోతుంది. చదువుకునే వయసులో ఫీజుల కోసం పార్ట్ టైం జాబులు, క్యాటరింగ్ పనులు చేస్తున్నారు.అందుకే స్త్రీలకు ఉచిత విద్య,వైద్యం అందించాలి' అని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు.జెఏసి నేతలు మహేశ్వరి, దివ్య, జ్యోతి, గాయత్రి, లావణ్య, హారిక, ప్రణీత, శ్రీవర్షిని పాల్గొన్నారు,

పార్లమెంట్ చర్చకు ఆహ్వానించడం నాట్య కళాకారిణిగా సంతోషంగా ఉంది : డాక్టర్ పద్మజారెడ్డి

చిక్కడపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) : రాజకీయ రంగంలోనూ మహిళలకు సమాన అవకాశాలు లభించిన కీలక ఘట్టంలో తనను ప్రత్యక్షంగా పార్లమెంట్ చర్చకు ఆహ్వానించడం నాట్య కళాకారిణిగా చాలా సంతోషంగా ఉందని పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ కూచిపూడి నాట్య గురు డాక్టర్ పద్మజారెడ్డి అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లో భాగంగా లోక్ సభలో రాజ్యాంగ సవరణ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం శుభపరిణామం అని అన్నారు. లోక్ సభలో జరిగే చర్చ, శుక్రవారం ఓటింగ్ తో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే ఘట్టం తిలకించారు. ఈ సందర్భంగా కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ఠ సేవలు అందించిన మహిళలను కొంతమందిని పార్లమెంట్ గ్యాలరీ లో కూర్చుని ఈ కీలక బిల్లు ఆమోదం పొందే ఘట్టానికి ప్రత్యక్షంగా ఆహ్వానించింది. తెలంగాణ నుంచి డాక్టర్ పద్మజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఢిల్లీ నుంచి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ అపూర్వ ఘట్టంలో తాను భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేశ చరిత్రలో ఇది కీలక ఘట్టం అని, సువర్ణ అక్షరాలతో లిఖించే మహిళా విజయం అని ఆమె అభివర్ణించారు. పంచాయితీల నుంచి పార్లమెంట్ వరకు మహిళలకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు రావడం ఆహ్వానించదగిన పరిణామం అని ప్రధాని నరేంద్ర మోదీకి, బిల్లును ఆమోదించనున్న ప్రతి ఒక్కరికి పద్మజా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. 29 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్ లో ఉందని, ఇన్నాళ్లకు వికసిత్ భారత్ రూపంలో చట్ట బద్ధత లభించనున్నదని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు నిర్ణయాత్మక శక్తిగా మారితే దేశానికి గొప్ప మార్గ నిర్దేశకత్వం వహిస్తారని ఆమె అన్నారు. మహిళా బిల్లు ఆమోదం అంటే పూర్తిగా జనహితం అని, ఇది పురుషులు కూడా ఆనందించాల్సిన అపూర్వ శుభదినం అని పద్మజా రెడ్డి సంతోషం వెలిబుచ్చారు.

ఉద్యోగుల ఏడు డిమాండ్లకు పరిష్కారం చూపిన జలమండలి

హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న జలమండలి ఎండి కె.అశోక్‌రెడ్డి

ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి ప్రతినిధి బృందం విజ్ఞప్తి మేరకు పది డిమాండ్‌లలో ఏడు డిమాండ్‌ల పరిష్కరానికి జలమండలి ఎండి కె.అశోక్‌రెడ్డి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. శుక్రవారం జలమండలి కార్యాలయంలో మొగుళ్ళ రాజి రెడ్డి ప్రతినిధి బృందనికి ఆయన ప్రొసీడింగ్స్ అందజేశారు. జి.పి.ఎ,పిఎ చేంజ్ యువర్ బ్రాంచ్ సమస్య పరిష్కరానికి రెండు రోజుల్లో ప్రొసీడింగ్ ఇస్తామని, మిగితా డిమాండ్‌లు ఎన్.పి.ఎస్ గ్రాజుటీ,క్యూ.ఏ.టి జె.టి.ఓ అప్డేట్ ప్రమోషన్ల వచ్చేవారం జరిగే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో మూడు అంశాలు పెట్టి వీటికి సంబంధించిన ప్రొసీడింగ్లు ఇస్తామని కె.అశోక్ రెడ్డి హామీ ఇచ్చినట్లు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసిన మొత్తం 10 డిమాండ్‌లలో సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, ఉద్యోగులకు బోర్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రకటించిన క్యాష్ ఇన్సెంటివ్, యూనిఫామ్ డ్రెస్, ఓటీ కంపెన్సషన్, జనరల్ ట్రాన్స్ఫర్ సెక్షన్ టు సెక్షన్ ఇబ్బంది కాకుండా ట్రాన్స్ఫర్, సీనియర్ అసిస్టెంట్ పిఎఫ్ ఏ టూ ఆఫీసర్ ప్రమోషన్స్, ఇన్ ఆపరేటివ్ పాన్, ఆధార్ వల్ల మూడు కోట్ల పైచిలుకు చిన్న స్థాయి ఉద్యోగులపై భారం పడకుండా మాఫీ వంటి ఏడు సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. మిగితా పెండింగ్ లోఉన్న మూడు డిమాండ్‌లు సాధ్యమైనంత త్వరలో పరిష్కరానికి జలమండలి ఎండి కె.అశోక్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ,జలమండలి ఎండి అశోక్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యలు మొత్తం పరిష్కరించే దిశగా పోరాడుతున్నామని, వచ్చే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాజిరెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రాజ్,నాయకులు బి.శంక ర్ ప్రకాష్, శ్రీనివాస్‌యాదవ్, గౌస్ పాషా, సిహెచ్. ప్రవీణ్ కుమార్, బి. రామకృష్ణ, జి. శ్రీకాంత్, చెన్నయ్య, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి : సాయిప్రసాద్ గౌడ్

వైద్య పరీక్షలు జరుపుతున్న వైద్యులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

బౌద్ధనగర్ డివిజన్ అంబర్‌నగర్ శకుంతల స్కూల్ వద్ద అంబనగర్ బస్తీకమిటీ అధ్యక్షులు నాగరాజు, నాని, ప్రమోద్‌ల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో స్థానికులు ఉచిత వైద్య పరీక్షలు జరిపించుకున్నారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల వద్ద అవసరమైన పరీక్షలు జరిపించుకోవడం వల్ల ఆరోగ్య పరంగా నష్టపోకుండా ఉంటామన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

టిఎన్‌జిఓ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను అమలు చేయాలి : జేఎసి

మాట్లాడుతున్న కేంద్ర టిఎన్‌జిఓ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఈచిత్రంలో తదితరులు

గన్‌ఫౌండ్రి,ఏప్రిల్ 17ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకుశుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో భోజన విరామ సమయంలోనిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసంహైదరాబాద్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన వందలాది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు,గజిటెడ్ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని వినిపించారు.ఈసందర్భంగా తెలంగాణ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్. ఎం. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు,నగదు రహిత చికిత్స,అందేలా పటిష్టమైనచ ,హెల్త్ కార్డుల విధానాన్ని అమలు చేయాలని, జూన్2వ తేది 2026లోపు నూతన పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లుల ఉద్యోగులకు రావాల్సిన అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎస్‌విధానాన్ని రద్దుచేసి,పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు.ఈకార్యక్రమంలో టిఎన్‌జిఓ రాష్ట్ర,నగర నాయకులు శ్రీనివాస్‌రావు, బి.శ్యామ్, చావరవి,రత్నాకర్‌రావు, కృష్ణయాదవ్, విక్రమ్ కుమార్,కె.ఆర్.రాజ్‌కుమార్, వి.అశోక్,ఎం.వి. రమణ, సురేందర్‌రెడ్డి,రాజశ్వర్‌రెడ్డి,గీతాసింగ్,ముకీమ్‌ఖురేషీ,బాల్‌రాజ్ వందలాది మంది ఉద్యోగులు,జాయింట్ యాక్షన్ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

దోమల నివారణపై ప్రత్యేక అవగాహన

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

వేనెళ్లగడ్డ కాలనీలో దోమల నివారణపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిహెచ్‌ఎంసి ఎంటమాలజిస్ట్ అధికారి కాసిఫ్ తమ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటిస్తూ దోమల పెరుగుదలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, చెత్తను సక్రమంగా నిర్వహించడం, మస్కిటో నెట్స్, రిపెలెంట్స్ వినియోగించడం వంటి సూచనలు చేశారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంట సిద్దిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, బాలమల్లేష్, లక్ష్మణ్, కాలనీ పెద్దలు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రకటించిన జనాభా లెక్కలు అసత్యం

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనాభా లెక్కలు పూర్తిగా బోగస్ అని, అసత్యమని దళిత బహుజన పార్టీ ఆరోపించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్‌విభజన బిల్లు సందర్భంగా తెలంగాణలో జనాభ లెక్కలు అంటూ 2011 జనాభా లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ప్రకటించడం అత్యంత దారుణం, సిగ్గు చేటని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ విమర్శించారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఎస్సీ కులాల్లోని మాల, మాదిగ కులాలకు చెందిన జనాభా లెక్కలు తప్పుడు సమాచారమన్నారు. 2027లోనే దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ తరువాతనే నియోజకవర్గాల పునర్‌విభజన చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో 33 శాతం రాజకీయ అవకాశాల కల్పన చట్టంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళలకు సబ్‌కోటా కేటాయించిన తరువాతే మహిళలకు రిజర్వేషన్‌ల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే 2027లో దేశవ్యాప్తంగా జనాభా లెక్కలు కులాలు, మతాలు వారిగా ఎస్సీ, ఎస్టీ, బిసి ఉప కులాల జనాభాను కూడా సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫలక్‌నుమా డిపోలో ఘనంగా మహనీయుల జయంతి

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న డిపో మేనేజర్ రమేష్

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్‌లో రాణించాలని ఫలక్‌నుమా డిపో మేనేజర్ ఎన్.రమేష్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫలక్‌నుమా డిపో ఆవరణల మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ మహనీయులు చూపిన బాట నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే మహనీయుల జీవిత విశేషాలను నేర్పించి వారిని సరియైన మార్గంలో నడిపించాలన్నారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్, పి.సుభాష్, ఎం.సుధాకర్‌రావు, రఘుపతి, విఠల్, విజయ్, అసిస్టెంట్ మేనేజర్ రాజయ్య పాల్గొన్నారు.

ఇంటాచ్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా వేదకుమార్ ఎన్నిక

సైఫాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

సమావేశంలో పాల్గొన్న వేదకుమార్, అశోక్‌సింగ్ ఠాకూర్, రవీంద్రసింగ్

ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఐఎన్‌టిసిహెచ్) మూడు సంవత్సరాల (2026 నుంచి 2029) కాలానికి జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా ఉన్న ఇంజనీర్ మణికొండ వేదకుమార్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైనారు. ఈ మేరకు ఢిల్లీలోని ఐఎన్‌టిసిహెచ్‌లో జరిగిన ఒక సమావేశంలో ఆయనకు ఈ అదనపు బాధ్యతలను ఆ సంస్థ అప్పగించింది. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిసిహెచ్ ఛైర్మన్ అశోక్‌సింగ్‌ఠాకూర్, సభ్య కార్యదర్శి రవీంద్రసింగ్ సమక్షంలో ఈ విషయాన్ని ప్రకటించారు. వేదకుమార్ నాయకత్వం, అనుభవం, వారసత్వ పరిరక్షణపై ఆయన అంకితా భావానికి గుర్తింపుగానే ఈ అవకాశం లభించిందని ఛైర్మన్ తెలిపారు. దక్షిణ భారతదేశం నుంచి జాతీయ కార్యవర్గానికి ఎంపికైన కొద్ది మందిలో ఆయన ఒకరన్నారు. ఇది దక్షిణ భారతదేశానికి గొప్ప గర్వకారణమన్నారు. సాంస్కృతి, వారసత్వ పరిరక్షణ, విద్యారంగాల్లో వేదకుమార్ చేసిన సేవలతో ఇంటాచ్ కార్యక్రమాలు మరింతగా బలోపేతం అవుతాయన్న అశాభావాన్ని ఛైర్మన్ వ్యక్తం చేశారు.

నాటక రచయిత వల్లూరి శివప్రసాద్‌కు వాసిరెడ్డి సీతాదేవి జాతీయ పురస్కార ప్రదానం

చిక్కడపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) : అభ్యుదయ భావజాలంతో, సామాజిక స్పృహతో వాసిరెడ్డి సీతాదేవి సృష్టించిన సాహిత్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని, అటువంటి గొప్ప రచయిత్రి పేరిట పురస్కారం అందుకోవడం శివప్రసాద్ నిరంతర కృషికి దక్కిన గౌరవం అని రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ , లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వాహక సంస్థ అధినేత డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షతన ప్రముఖ నాటక రచయిత వల్లూరి శివప్రసాద్‌కి డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి వంశీ రంగస్థల జాతీయ పురస్కారం 2026 ను ముఖ్యఅతిధిగా హాజరైన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చేతులమీదుగా అందించి ప్రసంగించారు. నాటక రంగానికి వల్లూరి శివప్రసాద్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సభాధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, సీతాదేవి సాహితీ విలువలను, శివప్రసాద్ రచనా శైలిని విశ్లేషించారు. దూరదర్శన్ డైరెక్టర్ కామేశ్వరి, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. వంశీ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, లేఖిని అధ్యక్షురాలు శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి, వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి రచనలపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమం జరిగింది. సర్వమంగళ గౌరి, నండూరి సుందరీ నాగమణ, మణి వడ్లమాని, కుసుమ ఉప్పలపాటి, సరస్వతి కరవది తదితర రచయిత్రులు సీతాదేవి వివిధ నవలలు, కథాంశాలపై ప్రసంగించారు.

ప్రముఖ నాటక రచయిత వల్లూరి శివప్రసాద్‌కు ఖీవాసిరెడ్డి సీతాదేవిఖీ జాతీయ పురస్కార ప్రదానం చేసిన దృశ్యం

పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

ముషీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిజీఈ జేఏసీ ముషీరాబాద్ మండలం కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. టీజీఈ జేఏసీ తలపెట్టిన దశలవారీ కార్యక్రమంలో భాగంగా వారు శుక్రవారం ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుపరచాలని, రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని కోరారు. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలుచేయాలని, సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులతో పాటు పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ ముషీరాబాద్ మండల కమిటీ సభ్యులు ఏ.చందన, పి.జ్యోతి, ఈ.నిరంజన్ గౌడ్, అనిల్‌కుమార్, పి.కృష్ణయ్య, బి.రమేష్, డి.సాయిశరత్, శివ సత్య ప్రసాద్, సునీత, భార్గవి, జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, జీపీఓలు యాదగిరి, పి.విజయ్‌కుమార్, అస్ర ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేస్తున్న టీజీఈ జేఏసీ ముషీరాబాద్ మండల కమిటీ నేతలు

విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం లేదు

-హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) : నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని, దేశాభివృద్ధిని కాంక్షించి ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియకు సహకరించాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. శుక్రవారం అడిక్ మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ అధ్యక్షతన పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్వహించిన సమావేశానికి దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని కొనియాడారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖీమహిళా బిల్లుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని, ఓటింగ్ సమయంలో పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు పాశం సాయికృష్ణ యాదవ్, పాశం శైలజ యాదవ్, సుజాత, మాధవి, సుశీల, దర్గా నర్సింగరావు, శివ, కౌండిన్య ప్రసాద్, కిషోర్, విన్ను ముదిరాజ్, రాజకుమార్, చంద్రశేఖర్, వర్మ పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీలు

ఆకస్మిక తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్

జీడిమెట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గాజులరామారం సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటరింగ్ సర్వీసులు నిర్వహిస్తున్న ప్రాంతాలను పరిశీలించగా, ఆహార తయారీ, సరఫరా ప్రాంతాల్లో అపరిశుభ్రమైన, అనారోగ్యకర పరిస్థితులు ఉన్నట్లు గుర్తించారు.ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగించే పరిస్థితులు ఉన్నందున సంబంధిత కేటరింగ్ సర్వీసులను ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో తక్షణమే సీజ్ చేశారు. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడంతో పాటు జరిమానాలు విధించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.సి అధికారులు, ఏఈ స్వాతి, ఎఫ్ఎస్ఓ పవన్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

బేగంపేట ఏప్రిల్ 17,ప్రభాతవార్త



బేగంపేట పరిధిలో రోడ్డు పక్కన ఏర్పడిన గుంతలను పూడుస్తున్న ట్రాఫిక్ ఏఎస్సై శ్యామల.

బేగంపేట పరిధిలో రోడ్ల మార్జిన్లలో ఏర్పడిన గుంతలను ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం పూడ్చారు .బేగంపేట పరిధిలో కొన్ని ప్రాంతాల్లో రోడ్డు మార్జిన్లలో భారీ సైజులో గుంతలు ఏర్పడ్డాయి.దీంతో వాహనదారులు రోడ్డు దిగి ఎక్కే క్రమంలో పడిపోతున్నారు.ఇది గమనించిన ట్రాఫిక్ ఏఎస్సై శ్యామల సిబ్బంది సహకారంతో శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో ఉన్న గుంతలను డస్ట్‌తో పూడ్చారు.దీంతో వాహనదారులకు కొంత ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణించాలని,మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని, హెల్మె ట్, సీటుబెల్ట్ ధరించాలని ఏఎస్సై వాహనదారులకు సూచించారు.

అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

మూసాపేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం, పోషణ అభియాన్‌లో భాగంగా శుక్రవారం వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆల్విన్ సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన 26 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, సీడీపీఓ రేణుక, మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావులతో కలిసి మొబైల్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి అందించిన ఈ మొబైల్ ఫోన్లు సమాచార మార్పిడి, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, రోజువారీ కార్యకలాపాల నిర్వహణలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా సమయానికి పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లదేనని సూచించారు. అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు అందజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, మారేళ్ల శ్రీనివాస్, ట్రిక్ శ్రీనివాస్, ఎండీ ఇబ్రహీం, గుమ్మడి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపటం ప్రాణాలకే ముప్పు

గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి

ముషీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాల బారిన పడి, ప్రాణాలకే ముప్పు ఏర్పడవచ్చునని గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ డి.వెంకటరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 14మంది నిందితులను నాంపల్లి మనోరంజన్ కాంప్లెక్స్‌లోని 10వ జుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేసినట్లు తెలిపారు. వారిలో ముగ్గురు వ్యక్తులు రవి (50), సుమన్ (25), శివకుమార్(31) డ్రంకెన్ డ్రైవ్‌లో మూడవసారి పట్టుబడటంతో వారికి 3రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,100 రూపాయల చొప్పున పెనాల్టీ విధించినట్లు సీఐ వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు.

జూబ్లీహిల్స్‌లో ఫేక్ నంబర్‌ప్లేటుతో చిక్కిన వాహనదారుడు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్‌లో నంబర్ ఫిప్టింగ్ వ్యవహారాన్ని మరిచిపోకముందే మరో వాహనదారుడు నకిలీ నంబరు ప్లేటుతో ప్రయాణిస్తూ ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఎస్సై నరసింహారావు రోడ్ నంబరు 54లోని వరలక్ష్మి కూడలిలో విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అటుగా వచ్చిన హోండా యాక్టివా వాహనం ఏపీ 39 కేజీ 7219 నంబరు గల వాహనదారుడు అనుమానస్పదంగా కనిపించడంతో ఆపి విచారించారు. వాహన పత్రాలు సమర్పించాలని సూచించారు. వాహన ఇంజిన్, ఛాసిస్ నంబర్లను తనిఖీ చేసిన ట్రాఫిక్ ఎస్సై వాహనానికి ఫేక్ నంబరు ప్లేటు ఉన్నట్లు గుర్తించారు. చలానాల నుంచి తప్పించుకొనేందుకు వాహనానికి తప్పుడు నంబరు ప్లేటును ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. నెల్లూరు జిల్లాకు చెందిన మధురానగర్ ప్రాంతంలో నివసించే వాహనదారుడైన వడ్లమూడి సురేష్(25)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపులకు మహిళ ఆత్మహత్య

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః

బంధువు వేధింపులతో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ ప్రవంతి నగర్‌లో తన సోదరుడితో కలిసి లక్ష్మి అనే మహిళ నివసిస్తుంది. భర్తకు దూరంగా పిల్లలతో కలిసి ఉంటున్న ఆమెను ఆమె ఆడపడుచు భర్త సంజీవ తరుచుగా వేధించేవాడు. ఆమె వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మాట్లాడేవాడు. దీంతో ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనపై ఆమె సోదరుడు విష్ణు ఫిర్యాదు చేయగా పోలీసులు సంజీవపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిజెపి ఎంపీ సూర్య బహిరంగ క్షమాపణ చెప్పాలి : నాగినేని సరిత

సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద బిజెపి ఎంపీ సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ శ్రేణులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలపై బిజెపి ఎంపీ తేజ స్వీ సూర్య అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదని కంటోన్మెంట్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగినేని సరిత, వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్‌లు హెచ్చరించారు. బిజెపి ఎంపీ తెలంగాణపై అనుచిత వాఖ్యలు చేసినందుకు నిరసనగా శుక్రవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఎంపీ సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ సూర్య తెలంగాణపై తమ ఇష్టానుసారంగా వాఖ్యలు చేస్తే తనకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. వెంటనే బేశరత్‌గా తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు శ్యామ్ సన్ రాజు, బల్వంత్ రెడ్డి, సదానంద్, 4వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు దుడ్డు సత్య నారాయణ, మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్,ధనలక్ష్మి, నరేశ్, మహేష్,భవానీ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : గీతారెడ్డి

గణేష్ దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు

అడ్డగుట్ట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: విఘ్నేశ్వరున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని మాజీ మంత్రి జె.గీతారెడ్డి తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ గణేష్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పి.నప్రభాకర్ యాదవ్, ఈఓ రామక్రిష్ణలు శాలువ కప్పి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందికంటి నగమని, వందన, వేణుగోపాల్ చారి, మాణిక్ ప్రభు, బిక్షపతి, సూపరిండెంట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం : జితేందర్‌నాథ్

అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో జితేందర్‌నాథ్

అల్వాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం 20లక్షలు వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మాజీ కార్పొరేటర్ శంఖుస్థాపన చేశారు. డివిజన్ సమాగ్రాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారం ఎనలేనిదని జితేందర్‌నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులుతో పాటుగా కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, లడ్డురెడ్డి, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డిసి భోగేశ్వర్

పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న డిసి

అల్వాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే క్రమంలో పౌరులు బాగస్వామ్యం అవసరమని అల్వాల్ సర్కిల్ డిసి భోగేశ్వర్ పేర్కొన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో బాగంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు ప్రధానంగా మలేరియా, డెంగ్యూ నివారణకు తీసుకోవవాల్సిన చర్యలుపై పౌరులకు డిసి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిలువ ఉండకుండా చూసుకోవడం, దోమలు పెరుగుదలను అరికట్టడం వంటి చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఇ సత్యనారాయణ, ఏఇ సమీర్ సిబ్బంది వేణు, గణేష్, రాజు ఇతరులు పాల్గొన్నారు.

ఛలో లోక్‌భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఖైరతాబాద్ నేతలు

ఛలో లోక్‌భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఖైరతాబాద్ కాంగ్రెస్ నేతలు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఛలో లోక్‌భవన్ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాక్యలను నిరసిస్తూ అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నేతలు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని ర్యాలీగా లోక్ భవన్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మామిడి నర్సింగ్‌రావు, రాములు చౌహన్, రామన్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ వనం సంగీతయాదవ్, మహాలక్ష్మిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

మధురానగర్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ దేదిప్యా విజయ్‌కుమార్.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త :
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందీయమన్నారు. వెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ వెల్లంకి ఫుడ్స్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. మండే వేసవిలో ప్రయాణికులను స్థానికులకు దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

రోడ్డు భద్రతల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి : డిసిపి శ్రీధర్

మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మల్కాజిగిరి డిసిపి శ్రీధర్,ఏసీపీ గోపాల్‌క్రిష్ణ, సిఐ వెంకటేశ్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతుందని, రోడ్డు భద్రతలపై వాహన చోదకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అరైవ్ అలైవ్ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రతి రోజు 20 మరణాలు రోడ్డు ప్రమాదాలతోనే దుర్మరణం అవుతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ భద్రతతో పాటు పిల్లల భద్రతకూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అతి వేగంగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. అందు వల్ల వాహన చోదకులు రోడ్డు భద్రతా సూత్రాలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. దిన దినం వాహనాలు పెరుగుతున్నాయి కానీ, రోడ్లు పెరగడం లేదన్నారు. అందు వల్ల వాహన చోదకులు,డ్రైవర్లు, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోతే వారి కుటుంబాలకు కూడా తీరని లోటు ఏర్పడుతుందన్నారు. గోల్డెన్ అవర్ దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో 108, అంబులెన్స్,సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఏసీపీగోపాలక్రిష్ణ, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్, డిఐ శ్రీశైలం నాయక్, జెబిఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు దొబ్బశ్రీనులతో పాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు జెఎసి ఉద్యమం వేగం

నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు

దుండిగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆర్డీవో కె. రామకృష్ణకు జేఏసీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కేంద్రాల్లో కూడా జేఏసీ పిలుపుతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వ పెద్దల దృష్టికి ఉద్యోగుల ప్రధాన సమస్యలను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం లక్ష్యమని జేఏసీ నాయకులు తెలిపారు. జేఏసీ పేర్కొన్న డిమాండ్ల ప్రకారం జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డుల అమలును వేగవంతం చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగులకూ ఓపీఎస్ అమలు చేయాలని, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని సూచించారు. వీఆర్ఎల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలని కూడా జేఏసీ కోరింది. ఈ డిమాండ్లన్నింటిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జెపిఏ ప్రెసిడెంట్ డి.ప్రకాష్‌రావు, ఎంఆర్ఐ రవికుమార్, ఎంఆర్ఐ రజినికాంత్, సునీత, టిపియుఎస్ ప్రెసిడెంట్ వెంకటేశం, హన్మంతరావు, నిర్మల, దర్శన్ గౌడ్, కుమార్, ఉపేందర్ రావు, హబీబ్‌మియా, మొయినుద్దీన్, చంద్రశేఖర్ గౌడ్, కృపాకర్ రెడ్డి, సీహెచ్ లక్ష్మయ్య, రాములు, రమేష్ పాక, రవి, మహేష్ పాల్గొన్నారు.

అడ్డగుట్టలో బిజెపి ఎంపి దిష్టిబొమ్మ దగ్ధం

అడ్డగుట్ట,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:
బిజెపి ఎంపీ తేజ స్వీ సూర్య తెలంగాణపై అనుచిత వాఖ్యలు చేసినందుకు నిరసనగా తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడ్డగుట్టలో బిజెపి ఎంపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీయూ జేఏసీ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ బిజెపి ఎంపీ సూర్య బేశరత్‌గా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ నాయకులు మోత్కూర్ మల్లేశ్, రాజు గౌడ్, డి.వెంకట్ లక్ష్మి, స్వరూప, అరుణ, ఉమా, బి.లక్ష్మి,శ్యామెల్,మహ్మద్, పి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

లబ్ధిదారు కుటుంబానికి చెక్కును అందజేస్తున్న దృశ్యం

జీడిమెట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త
పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాంవినోద్ కుమార్‌కి రూ.2 లక్షల విలువైన చెక్కును సుభాష్ నగర్ కార్పొరేటర్, ఎమ్మెల్యే సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు సన్నిధిగా నిలుస్తూ అవసరమైన సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజం సేవాకు ప్రజాహిత కార్యక్రమాలే ఉపయోగం : విజయారెడ్డి

అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న విజయరెడ్డి

ఖైరతాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):
సమాజంలో సేవాభావం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని విజయరెడ్డి అన్నారు. ఖైరతాబాద్‌లోని లైబ్రరీ చౌరస్తా (బడా గణేష్) వద్ద శ్రీ ఆర్యవైశ్య సంఘం ఖైరతాబాద్ వారి ఆధ్వర్యంలో, పి.జె.ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో 60వ నెల అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి. విజయ విచ్చేసి అన్నప్రసాదాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు, అవసరమైన వారికి ఆహారం అందించడం మహోన్నతమైన సేవ అని పేర్కొన్నారు. ప్రతి నెల అమావాస్య సందర్భంగా నిరంతరంగా 60 నెలలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పి.జె.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గంగపుత్ర,బెస్త,గూండ్ల కులాలను విస్మరించారు

కార్వాన్, ఏప్రిల్17(ప్రభాతవార్త)
సామాజిక ఆర్థిక సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన జాబితాలో తమ కులాల పేర్లు గంగపుత్ర,బెస్త,గూండ్ల కులాల పేర్లు బీసీ ఏ జాబితాలో అధికారికంగా ఉన్నప్పటికీ ఇటీవల జాబితాలో పొందుపరచ కపోవడం దారుణమని కార్వాన్,సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్నల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనందిసి వేణుబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ..జనాభా గణనలో కులగణన ద్వారా బీసీల లెక్క తేలితే,దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని పోరాటం చేస్తారని భావిస్తున్నదా అని ప్రశ్నించారు. బీసీ ఏ జాబితాలో ఉప కులాల పేర్లను మాత్రమే పేర్కొని గంగపుత్ర,బెస్త,గూండ్ల కులాలను విస్మరించారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై బీసీ కమిషన్ వెంటనే జోక్యం చేసుకోవాలని,సీఎం రేవంత్రెడ్డి సైతం దీనిపై దృష్టి సారించి గంగ పుత్ర,బెస్త,గూండ్ల కులాల వారిని గుర్తించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు తీసుకోని జాబితా సరిచేయాలని,లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగ పుత్ర,బెస్త, గూండ్ల కుల స్తులతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా,మండల కేంద్రాలలో,జిల్లా కేంద్రాలలో ఆందోళనలు చేపడతామని,తీవ్ర నిరసనలు ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాశన నర్సింగ్ రావు,ఆర్కే భగవాన్,గుడుమని కేశవులు,కట్ట అంజయ్య,గోడబోయిన హరిచరణ్,బాధ రాజ్ కుమార్,మామిడి మల్లేష్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో మెహదీపట్నం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్..

కార్వాన్,ఏప్రిల్ 17(ప్రభాతవార్త) పాదచారులకు ఇబ్బదికలు గకుండా వాహనాలు సాఫీగా సాగాలని మెహిదీపట్నం రైతు బజార్ వద్ద నిర్మిస్తున్న మెహదీపట్నం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. మెహదీపట్నం వద్ద గల పీవీఆర్ పై ఓవర్ బ్రిడ్జ్ కింది నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పైన నడవటానికి వీలుగా లేలు లేకుండా చిన్నగా ఉంది. మెహిదీపట్నం ప్రధాన రహదారిపై నిత్యం రద్దీగా ఉండి భారీ వాహనాలు తిరిగే రోడ్డు మీద అంత తక్కువ ఎత్తుతో ఫుట్ ఓవర్ కట్టారు. చిన్నగా ఉన్నా ఫుట్ ఓవర్ పై పబ్లిక్ కాస్త వంగి పోతారు కావొచ్చు కానీ లారీలు, ఇతర భారీ వాహనాలు వంగి పోలేవు కదా, ఉన్నతాధికారులకు ఈమాత్రం తెలియదా అని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఆల్రెడీ ఓ కంటెయినర్ గుద్దుకుందని, ఇంకా ముందు ఇంకెన్ని ప్రమాదాలు జరుగుతాయో అని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేయడంలో అధికారుల,నాయకుల పాత్ర ఉందా, ముడుపుల కోసమే ఫుట్ ఓవర్ నిర్మిస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

భోజన విరామంలో ఉద్యోగ సంఘాల జెఎసి నిరసన



భీమా భవన్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నేతలు మారం జగదీష్, ఎలూరి శ్రీనివాస్, కట్కూరి శ్రీకాంత్, వెంకటేశ్వర్ తదితరులు

హైదారబాద్,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:
తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం మధ్యాహ్నం వరకు భోజన విరామ సమయంలో ఉద్యోగులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. అబిడ్స్‌లోని భీమా భవన్‌లో నిర్వహించిన ఈనిరసన కార్యక్రమం టిజిఈజెఏసీ హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ ,కన్వీనర్ గదూరి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా టిజిఈజేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఎలూరి శ్రీనివాస్ రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ముజీబ్‌చ,బి శ్యామ్ స్థితప్రజ్ఞ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, సి.పి.ఎస్ ఉద్యోగులు భారీగా పాల్గొని తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, శ. హరి కృష్ణ, నిరంజన్ రెడ్డి, నరేంద్ర రావు, లక్ష్మణ్, శ్రీనివాస్, కృష్ణ, బి.శ్రీనివాస్ గౌడ్,నాగిరెడ్డి, దిఅమరేందర్, బాబుశంకర్, స్వరూప, రాజు, శ.ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మి, షేక్ అహ్మద్ సంతోష్, బాల నర్సింగ్,ఆదిత్య, మహేష్, సత్యనారాయణ, నవీన్ తదితరులు కూడా పాల్గొన్నారు

ప్రతి ఒక్కరూ ప్రజాపోలీస్‌గా మారాలి.. సిపి సజ్జనార్ పిలుపు

తొమ్మిదేళ్ల బాలికను రక్షించిన సెజల్‌ను శాలువతో సత్కరించి ప్రశంస పత్రం అందజేస్తున్న సీపీ

హైదరాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త
తొమ్మిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నిందితుడిని సాహసోపేతంగా అడ్డుకుని, పోలీసులకు అప్పగించిన ముగ్గురు పౌరులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం బషీర్‌బాగ్ లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో సెజల్, గణపతి, కాశీనాథ్‌లను ఆయన ఘనంగా సన్మానించి వారికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. ఈ నెల 14న సెజల్ తన స్నేహితుడు గణపతితో కలిసి యూసుఫ్ గూడ నుండి మాదాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10 సమీపంలో ఒక వ్యక్తి చిన్నారితో అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని గమనించారు. ఆ చిన్నారి కళ్లలో భయాన్ని చూసి చలించిపోయిన వారు, తక్షణమే స్పందించి అటుగా వెళ్తున్న కాశీనాథ్, శ్రీ నారాయణల సాయంతో నిందితుడిని అడ్డుకున్నారు. బాలికను సురక్షితంగా రక్షించడమే కాకుండా, డయల్ 100కు సమాచారం అందించి నిందితుడిని పోలీసులకు పట్టించారు. పోలీసుల విచారణలో నిందితుడు యూసఫ్ గూడకు చెందిన జావీద్ అనే వ్యక్తిగా తేలింది. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లిన సమయంలో,ఆ చిన్నారికి ఐస్‌క్రీమ్ కొనిస్తానని మభ్యపెట్టి తన బైక్‌పై తీసుకెళ్లి లైంగిక వేధింపులకు గురిచేసినట్లు నిర్ధారణ అయ్యింది. నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా నగర సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ సమయస్ఫూర్తితో, సామాజిక బాధ్యతతో వ్యవహరించిన ఈ యువతను కొనియాడారు. వీరి సాహసం సమాజానికి ఒక గొప్ప సందేశమని, మహిళలు, చిన్నారుల రక్షణలో పౌరులు ఇలాగే అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చు అని ఆయన అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు ఎంత కృషి చేసినా, పౌర చైతన్యం తోడైనప్పుడే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రజా పోలీస్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఇటీవల గోల్కొండ ప్రాంతంలో మహమ్మద్ ఫిరోజ్ అనే వ్యక్తి ఇలాగే ఎనిమిదేళ్ల బాలికను రక్షించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో ఏదైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 100కి ఫోన్ కాల్ గానీ, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ 94906 16555కి సమాచారం అందించి, బాధ్యతాయుతమైన పౌరులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రమేష్, జూబ్లీహిల్స్ ఎస్హెచ్ఓ సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్యాం సుందర్, ఇన్‌స్పెక్టర్ కరుణ కుమార్‌లు

చార్మినార్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : భవానీనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ఆటోడ్రైవర్ హత్యకేసును పోలీసులు ఛేదించారు. నిందితుని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. చార్మినార్ జోన్ డీసీపీ ఖారే కిరణ్ ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం...బాలాపూర్ షాహీన్ నగర్, వాదీ ఏ ముస్తఫా ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ సయ్యద్ అబ్దుల్ ఖదీర్ అలీ (21) ఈనెల 13వ తేదీ సాయంత్రం తన ఆటో తీసుకొని మొఘల్‌పురాలోని మీర్ కా దైరా స్మశాన వాటికకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయలు దేరాడు. అతని నుండి ఎంత సేపటికి ఫోన్ రాకపోవటం, సమాధానం లేక పోయింది. సాయంత్రం 5.40 గంటల ప్రాంతంలో సయ్యద్ అబ్దుల్ ఖదీర్ అలీ తలాబ్‌కట్టా రోడ్డు నెం.11 ప్రాంతంలోని తలా మసీదు సమీపంలో అపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. పోలీసులు అతనిని హరిబౌలి చౌరస్తాలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శరీర అంతర్గత గాయాల వల్ల చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పాన్‌షాప్ వద్ద సిగరెట్ తాగుతున్న మృతుడు అబ్దుల్ ఖదీర్ అలీని చూసిన నిందితుడు, భవానీనగర్ తలాబ్‌కట్టా నషేమన్‌నగర్ నివాసి, మాంసం దుకాణంలో పనిచేసే మహ్మద్ ముదస్సిర్ (19) అతనితో గొడవకు దిగాడు. ఖదీర్ అలీ తనను కోపంగా చూస్తున్నాడనే నెపంతో నిందితుడు అసభ్య పదజాలంతో దూషించి ఘర్షణ పడ్డాడు. పాన్‌షాపు యజమాని వారించినప్పటికీ ఖదీర్ అలీపై నిందితుడు ముదస్సిర్ విచక్షణారహితంగా దాడి చేశాడు. పిడికిలతో గుండె, మెడ, తలపై బలంగా కొట్టి, కిందకు నెట్టి వేశాడు. దీంతో అతనికి అంతర్గతంగా తీవ్ర గాయాలైయ్యాయి. పోలీసులు ముదస్సిర్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు. ఏసీపీ జి.శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎన్.కరుణ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు బి.పోచయ్య, జి.శ్రీకాంత్ సిబ్బంది నిందితుడిని అరెస్టు చేశారు.

వాసవి అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

ఆలయంలో పూజలు చేసిన అమరవాది,ఆగిరి తదితరులు.

బేగంపేట ఏప్రిల్ 17,ప్రభాతవార్త
రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమర వాది లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. శుక్రవారం సికింద్రాబాద్ ఆవుల మంద లోని శ్రీశ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి అమర వాది పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో వాసవీ అమ్మ వారి జయంతి వేడుకలను ఈ నెల 26వ తేదీన అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు,మండలాలు,గ్రామాల్లో అమ్మ వారి జయంతి వేడుకలను ఘనంగా జరిపేందుకు ఆర్యవైశ్యులు సన్నాహాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆవుల మంద లోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి ఆలయాన్ని అత్యద్భుతంగా పనర్నిర్మించారంటూ ఆలయ కమిటీ సభ్యులను,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్,దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బాలేందర్,తమ్మి వెంకటేష్, ఉపేందర్, పాలూరి సురేష్,పిప్పల అశోక్,నార్ల దీపక్,తాడ వెంకటేష్,తేరాల శ్రీనివాస్ తదితరు లు పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఆర్యవైశ్య పట్టణ మహాసభ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు అన్నదానం నిర్వహించడాన్ని ఆయన అభినందించారు.

బిజెపి ఎంపి తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలు

ముషీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:
పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాకస్తాన్ విభజనతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలు నల్లెల్ల కిషోర్, శ్రీపతి సతీష్, పి.బాలరాజ్‌గౌడ్‌లు స్పష్టం చేశారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్ర ఏర్పాటు కొన్ని దశాబ్దాల పోరాటమని, కోట్లాది మంది ప్రజల ఆకాంక్షల ఫలితమని, అటువంటి పవిత్రమైన ఉద్యమ ఫలితాన్ని, రక్తపాతంతో కూడిన భారత్-పాక్ విభజనతో పోల్చటం తేజస్వీ సూర్య అజ్ఞానానికి నిదర్శనమని, బీజేపీ మంత్రి కిషన్‌రెడ్డి దీనిని సమర్ధించటం నీతిమాలిన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవమానించటమేనని, తేజస్వీ సూర్య పార్లమెంటులో విషం చిమ్ముతూ ఉంటే తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటని అన్నారు. తెలంగాన ఏర్పాటును ఒక దురదృష్టకర సంఘటనగా చిత్రీకరించటం ద్వారా బీజేపీ తన ద్వంద్వ నీతిని మరోసారి బయటపెట్టుకుందని, విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు రావల్సిన హక్కుల గురించి మాట్లాడకుండా కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చేలా మాట్లాడటం దుర్మార్గమని ఆరోపించారు. తక్షణమే తేజస్వీ సుర్య తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షం తెలంగాణ ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎం.శ్యాంసుందర్, కరణం కిరణ్, భానుప్రకాష్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
క్ర.సం.1, నిట్ నం. 02/SE (KZ)/GHMC/T1/2026-27, తేది: 16.04.2026, పనులు / ఉత్పత్తుల యొక్క పేరు: GHMC, ఖైరతాబాద్ జోన్‌లో 35-ఖైరతాబాద్ సర్కిల్‌లో నెక్లెస్ రోడ్, రైల్వే స్టేషన్ వద్ద స్మార్ట్ మల్టీ లెవెల్ మెకనైజ్డ్ కారు మరియు మోటార్ సైకిల్ పార్కింగ్ సౌకర్యం అభివృద్ధి. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ & సమయం: ప్రారంభ తేదీ: 20.04.2026 మ.03.00 గం. నుండి చివరి తేదీ & సమయం: బిడ్స్ స్వీకరణ కొరకు: 27.04.2026 మ.3.00 గం. అధికారి పేరు, చిరునామా, ఫోన్ నం: సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం, జోనల్ కమిషనర్, ఖైరతాబాద్ జోన్, సెల్ నం: 8790522144. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
కమిషనర్. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (KZ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
DIPR.No.880-PP/CL/Advt/1/2026-27, తేది: 17.04.2026

IN THE COURT OF THE HON'BLE ADDL. I ADDL JUNIOR CIVIL JUDGE-CUM-V ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDIPALLY
O.S.No. 158 OF 2026
BETWEEN:
Umabai Gajbikar and 3 others ...Plaintiffs
AND
1. All concened
2. The Mandal Tahsildar of Ghatkesar Mandal, Having office Near near the Pillayipalli Main Road, Ghatkesar, Medchal-Malkajgiri District, Telangana 501301, ...Defendants
Sirs,
Whereas the above-named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs of Gjabinkar Eshwar. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at **10.30 A.M. on 04-05-2026** either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise, the matter will be heard and decided exparte in your absence.
SCHEDULE PROPERTY
All that Open plot No.52, in Sy No.11, admeasuring 200 Sq Yds or 167 Sq Mtrs, situated at Vinoothna Residency, Aushapur village, and Grampanchayat, Ghatkesar Mandal, Medchal Malkajgiri-District under SRO Ghatkesar and bunded by :-
BOUNDARIES FOR PLOT
North : 30 wide road
South : Plot No.53,
East : 50 wide road
West : Plot No.73,
By order of the court
(Bumanandham Ganji)
ADVOCATE,
Hayathnagar, Hyd.
Ph: 9392552949

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT :: MALKAJGIRI
I.A. NO. 498 OF 2025
IN
I.A. NO. 646 OF 2024
IN
O.S. No. 1304 OF 2015
(On the file of Sessions Court for Trial of SC/ST cases, R.R. Dist., at L.B.Nagar)
Between:
Smt. E. Sattamma and 5 others ...Petitioners/Plaintiffs
AND
Pasuladhi Bixapathy and others ...Respondents/Defendants
NOTICE
To,
1. **Pasuladi Sujatha** W/o. Late Pasuladi Krishna (Respondent No.23), Aged about 43 years Occ: Housewife, R/o. H.No. 2-18, Chowdariguda (V), Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. **Pasuladi Rakesh,** S/o. Late Pasuladi Krishna (Respondent No.24), Aged about 28 years Occ: Business, R/o. H.No. 2-18, Chowdariguda (V), Ghatkesar Mandal,Medchal-Malkajgiri District.
3. **Chintala Sravani Mudiraj** W/o. Chintala Upender Mudiraj, (Respondent No.25) Aged about 25 years Occ: Housewife, R/o. H.No. 3-61, Weaker Section Colony, Ahmedguda, Keesara Mandal, Medchal-Malkajgiri District.
The above-named Petitioners filed the above petition vide I.A. No. 498 of 2025 in I.A. NO. 646 of 2024 in O.S.No. 1304 of 2015 against the Respondents /Defendants for LRs Petition and the said matter stands posted to 05-05-2026 for your appearance. Hence you are hereby directed to appear before the Court on **05-05-2026 at 10.30 A.M.** either in person or through Advocate, in case of your failure the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/-
K. V. SUDHAKAR, G. ROOPA REDDY, SUNDEEP.R.P, ADVOCATES
FLAT NO. 501, PRASHANTHI NILAYAM, ROAD No. 3, GREEN HILLS COLONY, KOTHAPET, HYDERABAD.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT :: MALKAJGIRI
I.A. NO. 501 OF 2025
IN
I.A. NO. 75 OF 2024
IN
O.S. No. 1304 OF 2015
(On the file of Sessions Court for Trial of SC/ST Cases, R.R. Dist., at L.B.Nagar)
Between:-
Smt. E. Sattamma and 5 others ...Petitioners/Plaintiffs
AND
Pasuladhi Bixapathy and others ...Respondents/Defendants
NOTICE
To,
1. **Pasuladi Sujatha** W/o. Late Pasuladi Krishna (Respondent No.23), Aged about 43 years Occ: Housewife, R/o. H.No. 2-18, Chowdariguda (V), Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. **Pasuladi Rakesh,** S/o. Late Pasuladi Krishna (Respondent No.24), Aged about 28 years Occ: Business, R/o. H.No. 2-18, Chowdariguda (V), Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
3. **Chintala Sravani Mudiraj** W/o. Chintala Upender Mudiraj, (Respondent No.25) Aged about 25 years Occ: Housewife, R/o. H.No. 3-61, Weaker Section Colony, Ahmedguda, Keesara Mandal, Medchal-Malkajgiri District.
The above-named Petitioners filed the above petition vide I.A. No. 501 of 2025 in I.A No.75 of 2024 in OS.No. 1304 of 2015 against the Respondents /Defendants for LRs Petition and the said matter stands posted to05-05-2026 for your appearance. Hence you are hereby directed to appear before the Court on **05-05-2026 at 10.30 A.M.** either in person or through Advocate, in case of your failure the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/-
K. V. SUDHAKAR, G. ROOPA REDDY, SUNDEEP.R.P, ADVOCATES
FLAT NO. 501, PRASHANTHI NILAYAM, ROAD No. 3, GREEN HILLS COLONY, KOTHAPET, HYDERABAD.

దశాబ్ది వేడుకల్లో హిందూ బంధువుల మహా సమ్మేళనం

తుర్కయంజాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్ మన్నెగూడ విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదురుగా నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లు శుక్రవారం పూర్తయ్యాయి. రాష్ట్రీయ స్వయం సేవ సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా తుర్కయంజాల్, ఇంజాపూర్ కమ్మ గూడా, రాగన్నగూడ, పాటిగూడ, కుర్మగూడ, మన్నెగూడ, ఎం ఎం కుంట, హిందూ సమ్మేళన ఉత్సవ సమితి సభ్యులు హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని నిర్ణయించారు. నేడు (శనివారం) సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందని ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ధర్మజాగరణ నిధి ప్రముఖ్ ఏడుదొడ్ల శ్రీనివాస్ రెడ్డి, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళ ప్రముఖ్ డాక్టర్ కళ్లెం స్వప్న పాల్గొననున్నారు. ఆశీర్వచనాలకు.. మెళ్ళూరి నవీన్ శర్మ, కేతావత్ జయరాం గురుస్వామి అందించనున్నారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం, సనాతన హైందవ ధర్మ విలువలను పరిరక్షించడం మరియు సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడం ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సామ భీమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శంకర్ రావు, మల్లెల ప్రేమ్ సాయి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గోపీనాథ్, బోస్ పల్లి ప్రతాప్, బచ్చి గళ్ళ రమేష్, కార్తీక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ట్రాఫిక్ అదనపు డిసిపి రాందాస్ తేజావత్

ఆర్టీసీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న ట్రాఫిక్ అదనపు డీసీపీ రాందాస్ తేజావత్, మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు రాము, నర్మదా తదితరులు.

మలక్ పేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ట్రాఫిక్ అదనపు డీసీపీ రాందాస్ తేజావత్ పేర్కొన్నారు. మలక్ పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నేషనల్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ 2026 కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఆర్టిసి బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో కలిసి నిర్వహించి రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అదనపు డీసీపీ రాందాస్ తేజావత్, మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా వాహనాలను నడపాలని పేర్కొన్నారు. సురక్షిత డ్రైవింగ్ పై అవగాహన కల్పించడంతోపాటు ఓవర్ స్పీడ్ నివారణ, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని, దాని వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సహకారంతో ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాము, నర్మదా, రాజు రాథోడ్ పాల్గొన్నారు.

మలక్ పేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నర్సింహ

మలక్ పేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

మలక్ పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్‌గా కుంభం నర్సింహ నియమితులయ్యారు. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఉత్తర్వుల మేరకు డబీర్ పూర పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నర్సింహ మలక్ పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. మలక్ పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన పిడమర్తి నరేష్ కొద్ది రోజుల క్రితం హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. మలక్ పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కుంభం నర్సింహ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల కర్తవ్యమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

పాత నేరేడ్‌మెట్‌లో హిందూ సమ్మేళనానికి శంఖారావం

నేరేడ్ మెట్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త :

మల్కాజిగిరి మండలం నేరేడ్ మెట్ ప్రాంతంలో హిందూ ఐక్యతను చాటిచెప్పే విధంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళనానికి సంబంధించి ఆహ్వాన కరపత్రాన్ని కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు. నేరేడ్ మెట్ శివాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ కరపత్రాన్ని విడుదల చేయగా, సభ్యులు కార్యక్రమ విజయవంతానికి కట్టుబడి పని చేయాలని సంకల్పించారు. ఈ నెల 25వ తేదీ శనివారం సాయంత్రం నేరేడ్మెట్ మూడుగుల్ల వద్ద జరగనున్న ఈ హిందూ సమ్మేళనం పట్ల స్థానిక ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. పాత నేరేడ్మెట్ బస్తి పరిధిలోని భగత్ సింగ్ నగర్, కేశవనగర్, న్యూ విద్యానగర్, సైనిక్ నగర్, దేవీనగర్, రామ్ బ్రహ్మ నగర్, బలరాం నగర్, సీతారాం నగర్, ఈస్ట్ శ్రీకృష్ణ నగర్, వెస్ట్ శ్రీకృష్ణ నగర్, శ్రీకృష్ణ నగర్, ఎల్బీనగర్, కృపా కాంప్లెక్స్, షిరిడి సాయి నగర్ తదితర కాలనీలలో నివసిస్తున్న హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో భాగంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, గోవింద నామాల పారాయణం, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదనంగా సంగీతం, కూచిపూడి, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రోత్సహించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా డ్రైవ్‌ను నిర్వహించారు. డిగ్రీని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో ఈ మేళాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ద్వారా దాదాపు 70 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపికలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్‌లతో పాటు పలువుఉ పాల్గొన్నారు.

అస్మాన్‌ఘాడ్ డివిజన్ ఎస్సీలకు కేటాయించాలని మంత్రికి వినతి

మలక్ పేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు శ్యాం రావు, బొట్టు శ్రీను, గడ్డం నందు తదితరులు.

మలక్ పేట్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఆస్మాన్ ఘాడ్ డివిజన్ ను ఎస్సీలకు కేటాయించాలని భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాం రావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి డి. గోపాల్ నాయకులు బొట్టు శీను, గడ్డం నందులు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారు కలిసి నూతనంగా ఏర్పడిన ఆస్మాన్ ఘాడ్ డివిజన్ ను ఎస్సీలకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలక్ పేట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి మున్సిపల్ డివిజన్లలో ఇప్పటివరకు ఏ ఒక్క డివిజన్ ను ఎస్సీలకు రిజర్వ్ చేయలేదని మంత్రికి తెలియజేయడం జరిగిందని వివరించారు. అస్మాన్ ఘాట్ డివిజన్ లో ఎస్సీల జనాభా అధికంగా ఉందని ఆస్మాన్ ఘాడ్ డివిజన్ ను ఎస్సీలకు రిజర్వ్ చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఆస్మాన్ ఘాడ్ డివిజన్ ను రిజర్వేషన్ కేటగిరిలో ఎస్సీలకు కేటాయించినట్లయితే డివిజన్ అభివృద్ధి చెందడంతో పాటు షెడ్యూల్ కులాల తరఫున జిహెచ్ఎంసి లో బలమైన వాదన వినిపించడానికి ఎస్సీలకు డివిజన్ ఉంటుందని వివరించారు. వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధి గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని బలమైన వాదనకు మద్దతుగా ఎస్సీ ప్రజలకు అన్ని విధాలుగా సహకరించి ప్రభుత్వం నుండి మలక్ పేట్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఆస్మాన్ ఘాడ్ డివిజన్ ఈ ఎస్సీలకు కేటాయించడానికి సహకరించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు కుమార్, శ్రీనివాస్, వెంకట స్వామి, రోజా రాణి, కొమురన్న తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డి అనుమానాస్పద మృతిపై పారదర్శక విచారణ జరగాలి

-రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్

బడంగ్‌పేట్‌లో రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ రాష్ట్రబిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: బడంగ్‌పేట్‌లో అవినీతి అక్రమాలు, దాదాపు 150 కోట్ల మేర కుంభకోణాలను సాహసోపేత పోరాటాల ద్వారా బయటపెట్టిన బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలు బయటకు వచ్చేలా పారదర్శక విచారణ జరపాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పోలీసు శాఖను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన బడంగ్‌పేట్‌కు విచ్చేసి రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కొడుకు మృతితో శోకసంద్రంలో ఉన్న తండ్రి రాళ్ళగూడెం లక్ష్మారెడ్డిని అదే విధంగా మృతుని భార్య, కుమార్తెలు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బడంగ్‌పేట్‌లో జరిగిన కోట్ల కుంభకోణాన్ని బట్టబయలు చేసిన రామకృష్ణారెడ్డి స్వగృహంలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలచివేసిందని అన్నారు. పార్టీకి అంకితభావంతో పని చేస్తున్న నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. రామకృష్ణారెడ్డి మృతితో పెను విషాదంలో ఉన్న కుటుంబానికి బిజెపి రాష్ట్ర శాఖ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీసేలా పారదర్శకమైన విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, మీర్‌పేట్ బిజెపి-2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు రామిడి శూరకర్ణారెడ్డి, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, యువమోర్చా నేతలు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

19న రామంతాపూర్‌లో భవ్య హిందూ సమ్మేళనం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు

రామంతాపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో భవ్య హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు ఒగిరాల రమేష్, ఉపాధ్యక్షుడు జగదీశ్ చంద్ర రావు, యదునందన ఆచార్య, జల్లి వెంకట్ రెడ్డి, బి. మల్లేశం, లక్ష్మణ్ దాస్, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రావు, సంఘటన కార్యదర్శి కామరాజు అరుణ, బీజేపీ సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులు తిండేరు భార్గవి, సోమ శ్రీనివాస్, ఒగిరాల సాయి రామ్, బాల రాజ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి విశిష్ఠ అతిదిజులుగా భువనేశ్వరి పీఠాధీశ్వరులు, గన్నవరం శ్రీ చిదానంద ఆశ్రమానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ కమలనంద భారతి స్వామిజీ హాజరై అనుగ్రహభాషణం చేస్తారని తెలిపారు. కార్యక్రమ వక్తలుగా తెలంగాణ స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత మహిళా ప్రముఖ్ డా. కళ్ళెం స్వప్న, ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యాకారిణి సభ్యులు మాననీయ భాగయ్య పాల్గొని హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి, జాతీయ భావనలపై మాట్లాడుతారని తెలిపారు. కూచిపూడి, భారత నాట్యం, భారతీయ యుద్ధ విద్య కలరిపయట్టు, శాస్త్రీయ సంగీత గానము వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రామంతాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి నేతలు అనిల్ కుమార్, శేష రెడ్డి, నవీన్ పటేల్, కోశాధికారి బవిరిశెట్టి రమేష్, బి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా బండారి శోభన్

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

మీర్‌పేట్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన బండారి శోభన్

హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా బండారి శోభన్ బాధ్యతలు చేపట్టారు. కమీషనర్ సజ్జనార్ చేసిన పలువురు ఇన్స్‌పెక్టర్ల బదిలీలలో భాగంగా ఇక్కడ పని చేస్తున్న శంకర్‌కుమార్ నాయక్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్ కాగా స్పెషల్ బ్రాంచిలో పని చేస్తున్న శోభన్ మీర్‌పేట్‌కు వచ్చారు. 2007లో ఎస్ఐగా నియామకంతో పోలీస్ శాఖలో ఆరంగ్రేటం చేసిన శోభన్ 2017లో ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఇంటలిజెన్స్ విభాగంలో ఇన్స్‌పెక్టర్‌గా, కామారెడ్డి బిచుకుండ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా, అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)లో ఇన్స్‌పెక్టర్‌గా పని చేసిన ఆయన తర్వాత సూడాన్ దేశంలో సౌత్‌లో యునైటెడ్ నేషన్ మిషన్‌లో పోలీస్ అడ్వయిజర్‌గా కొంత కాలం పని చేసి తిరిగి వచ్చి హైదరాబాద్‌లో కీలకమైన పంజాగుట్ట పిఎస్ ఎస్‌హెచ్ఓగా తర్వాత స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించారు. మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వాలని సూచించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

దాత సహకారంతో మాతృదేవోభవ ఆశ్రమ స్లాబు నిర్మాణం



స్లాబు నిర్మాణపు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఐపిఎస్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: రోడ్లపై దిక్కుతోచని స్థితిలో మతిస్థిమితం లేక తిరిగే అభాగ్యులను చేరదీసి వారి బాగోగులు చూస్తున్న నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమ నూతన భవన స్లాబు నిర్మాణపు పనులను శుక్రవారం మాజీ ఐపిఎస్ అధికారి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఆశ్రమం మొదటి అంతస్తు నిర్మాణం కోసం తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ ఛైర్మన్, ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేశ్ రూ.12 లక్షల విలువ చేసే రెడీమిక్స్‌ను విరాళంగా ఇచ్చిన నేపథ్యంలో విచ్చేసిన ప్రవీణ్‌కుమార్ స్లాబు నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతిస్థిమితం లేని అభాగ్యులను ఆదుకుంటున్న మాతృదేవోభవ ఆశ్రయ వ్యవస్థాపకుడు గట్టు గిరిని అభినందించారు.

హెచ్‌పిఎస్‌లో ఫీజుల పెంపునకు నిరసనగా ధర్నా

రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ ముందు ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, బిఆర్ఎస్ నేతలు

రామంతాపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఫీజుల పెంపునకు నిరసనగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. వీరికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు తమ కార్యకర్తలతో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో చర్చల పేరుతో ఏడాదికి పైగా సాగుతున్న జాప్యంతో విసిగిపోయిన తల్లిదండ్రులు వీధుల్లోకి వచ్చారని తెలిపారు. రాబోయే ఐదేళ్లపాటు ఫీజులను యదజాతదజంగా ఉంచాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఫీజు పెంపుపై లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు మొదటి టర్మ్ ఫీజు చెల్లింపులన్నింటినీ నిలిపివేయాలని కోరారు. తల్లిదండ్రుల ప్రతినిధులు మరియు పాఠశాల యాజమాన్యం మధ్య జరుగుతున్న చర్చలలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. గత నాలుగేళ్లలో ఫీజులు ఏకంగా 141 శాతం పెరిగాయని, 2021లో ఒక్కో విద్యార్థి ఫీజు సుమారుగా రూ.83,630 ఉండగా, 2025 నాటికి రూ.2,01,628 మార్కును దాటిందని తెలిపారు. రామంతపూర్‌లో జరుగుతున్న నిరసనలకు హెచ్‌పిఎస్ బేగంపేట్ శాఖకు చెందిన తల్లిదండ్రుల ప్రతినిధులు కూడా సంఘీభావం తెలిపారు. పాఠశాలలో ప్రమాణాలు క్షీణిస్తున్నాయని, ఆహారం, క్రీడా మౌలిక సదుపాయాలు సరిగ్గా కల్పించడం లేదన్నారు. పదవి కాలం పూర్తయిన కొనసాగుతున్న ప్రిన్సిపాల్‌ను తక్షణమే తొలగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గండజం నాగేశ్వర్రావు, సూరం శంకర్, ప్రశాంత్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో కుళ్లిన శవం వెలికితీత

నేరేడ్ మెట్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త : నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేకే కాలనీలో సంచలన ఘటన వెలుగుచూసింది. తాళం వేసి నెలలుగా మూసివేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని శవం బయటపడటంతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికుల వివరాల ప్రకారం, ఆ ఇంట్లో గతంలో ఒక వ్యక్తి కిరాయికి నివసించేవాడు. అయితే మూడు నెలలుగా ఇంటికి తాళం వేసి ఉండటంతో పాటు అద్దె కూడా చెల్లించకపోవడంతో ఇంటి యజమానికి అనుమానం కలిగింది. ఈ క్రమంలో యజమాని వచ్చి తాళం విరగదీసి లోపలికి వెళ్లగా, కిచెన్ బండ కింద గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది. శవం పూర్తిగా కుళ్లిన స్థితిలో ఉండటంతో మృతుడు పురుషుడా లేదా మహిళా అన్నది స్పష్టంగా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలిసిన వెంటనే నేరేడ్మెట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శవాన్ని శవ పరీక్ష కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

అమావాస్య సందర్భంగా చంపాపేటలో అన్నదానం

అన్నదానం చేస్తున్న భగవాన్, రవి ముదిరాజ్

సైదాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అన్న ప్రసాద వితరణ కమిటి చైర్మన్ దండేటికార్ భగవత్ జి(భగవాన్) అన్నారు. అమావాస్య సందర్భంగా శుక్రవారం శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అన్న ప్రసాద వితరణ కమిటి ఆధ్వర్యంలో చంపాపేటలోని నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి చైర్మన్ భగవాన్ మాట్లాడుతూ గత 36 మాసాలుగా ప్రతి అమావాస్య రోజు అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బినగర్ బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, కమిటి సభ్యులు సుశీల్ కుమార్, సంతోష్ లడ్డ, చింటు, ఆడెల్ల రాజు, టింగ్లికార్ రాజేష్, అండేకార్ వెంకటేష్, తిలక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

22న శ్రీ విజయ దుర్గమాత దేవాలయం వార్షికోత్సవం

శ్రీ విజయ దుర్గమాత దేవాలయం

సైదాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని శ్రీ విజయ దుర్గమాత దేవాలయం 21వ వార్షికోత్సన్ని ఈ నెల 22వ తేదీ బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నంనఅన్నదానం ఉంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటి సభ్యులు సునీల్‌రెడ్డి, అల్లి శ్రవణ్, రవి శంకర్‌లు కోరారు.

ఆర్కేపురం అభివృద్ధికి నిధులు కేటాయించండి

వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అరవింద్‌శర్మ

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

ఆర్కేపురం డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని మహేశ్వర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ విజ్ఞప్తి చేశారు. మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిసి ఉమ్మడి ఆర్కేపురం డివిజన్లోని కాలనీలలో గత ప్రభుత్వంలో సబితమ్మ మంత్రిగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చెయ్యాలని అప్పటి జిహెచ్ఎంసి కమిషనర్ కు లేఖ వ్రాసిన నేపథ్యంలో జనరల్ ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయినాయని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన నుంచి అ అభివృద్ధి పనులకు బ్రేక్ పడిన విషయం తెలుసుకొని గత సంవత్సరం నుండి ఎన్నోసార్లు నిధులు విడుదల కోరుతూ లేఖ వ్రాసిన విషయం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి విధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మల్కాజిగిరి కమిషనరేట్ ఏర్పడడంతో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలకు రూ.4కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే మరల కమిషనర్‌కి వ్రాసిన లేఖను వారి కార్యాలయంలో కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాచారి, నెలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బిసి హక్కుల సాధన కోసం జన జాగరణ జాతర

పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న బ్రహ్మయ్య

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

బీసీ హక్కుల సాధన కోసం జన జాగరణ జాతర కార్యక్రమాన్ని భారీఎత్తున నిర్వహిస్తున్నామని మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రచారకార్యదర్శి పెదవుర బ్రహ్మయ్య పేర్కొన్నారు. మాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏప్రిల్ 19వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2లకు నిర్వహించనున్న బిసి జన జాగరణ జాతర కార్యక్రమానికి సంబంధించిన గోడ పోస్టర్ని నాగోలు మాస్ కార్యాలయంలో మాస్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగాబ్రహ్మయ్య మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కుల సాధన కోసం జన జాగరణ జాతర ఎంతో ముఖ్యమని, జాతరలో భారీ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జన జాగరణ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా బిసి నాయకుడు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోదా మల్లికార్జునగౌడ్, ఉపాధ్యక్షులు గుణగంటి చంద్రశేఖర్‌గౌడ్, గుండ్ల ఆంజనేయులుగౌడ్, భరద్వాజ్ ముదిరాజు, కార్యదర్శి అమృతమార్కండేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మునగాల మురళీకృష్ణ, జూలూరి నరేష్, రమేష్, మహేష్, తిరుపతి, వికలాంగుల మురుగుజుల సంఘంమల్లేష్, గణేష్, పృథ్వీరాజ్, గణేష్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కృతజ్ఞతలు

-పార్లమెంట్‌లో చారిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యమైన మల్కాజ్‌గిరి ప్రజాప్రతినిధులు

నేరేడ్ మెట్ ఏప్రిల్ 17,ప్రభాతవార్త :

మహిళలకు మూడొంతుల (33 శాతం) రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక సవరణ ద్వారా బిల్లును ఆమోదించిన కేంద్ర ప్రభుత్వానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం మహిళల సాధికారతకు కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్‌కు మద్దతు తెలిపే క్రమంలో ఎంపీ ఆహ్వానం మేరకు ఢిల్లీకి వెళ్లిన మల్కాజ్‌గిరి ప్రాంత ప్రజాప్రతినిధులు, ఆయన నివాసంలో నిర్వహించిన చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్‌లో జరిగిన ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో కీలక మలుపు తిప్పే ఈ నిర్ణయానికి సజీవ సాక్షులుగా నిలవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి ఇది కొత్త దారిని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోలాలి మాజీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, క్యానం రాజలక్ష్మి, మీనా ఉపేందర్ రెడ్డి, కొంతం దీపిక, ఆకుల శ్రీవాణి, నర్మద, విజయలక్ష్మి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పదవీవిరమణ చేసిన పారిశుధ్య కార్మికులకు సన్మానం



పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న బి.జె.పి.నాయకులు

వనస్థలిపురం. ఏప్రిల్.17.ప్రభాతవార్త

బిజెపి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలోని జిల్లా కార్యాలయంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన పారిశుద్ధ కార్మికుల పాదాలను నీటితో కడిగి, వారికి చీరలను బహుమతిగా అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పదవీ విరమణ చేసిన పారిశుద్ధ కార్మికులు తమ జీవితకాలంలో సమాజ ఆరోగ్యానికి, పరిశుభ్రతకు అపారమైన సేవలు అందించారని, వారికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధ కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించారని, పదవీ విరమణ అనంతరం కూడా వారి సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీ నరేష్ యాదవ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాటన్ క్రాంతి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిట్టిపోలు రవికుమార్, శ్రీధర్ రావు, బొమ్మిడి కిరణ్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గంగం ప్రేమ్నాద్, విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ్ జోగి, సీనియర్ నాయకులు పోచంపల్లి గిరిధర్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, తడకమల్ల రవి కుమార్, జీవన్ రెడ్డి, బి జె వై ఎమ్ అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ కారిడార్ పనులు పరిశీలించిన జోనల్ కమిషనర్లు

ట్రాఫిక్ దారిమళ్లింపు.. ఆటంకాలు లేకుండా చర్యలు

కారిడార్ పనులు పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్లు రాధిక గుప్తా, హేమంత్ పాటిల్ తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఉప్పల్ ప్రధాన రహదారిలో జరుగుతున్న కారిడార్ పనులను శుక్రవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఎల్బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ట్రాఫిక్ నిర్వహణపై ప్రణాళికను సమీక్షించారు. నాగోలు రహదారిలో కొనసాగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ దారిమళ్లింపు అమలులో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప్పల్ కారిడార్ నిర్మాణ పనుల దృష్ట్యా, సులభమైన రాకపోకల కోసం నాగోల్ యూటర్న్ మీదుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి, నాగోల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ట్రాఫిక్ డీసీపీ, ఏసీపీ, సీఐ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

యూడిఐడి కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

యూడిఐడి కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూడిఐడి కార్డులను పలువురు దివ్యాంగులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న యుడిఐడి కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ దివ్యాంగుల అధ్యక్షులు మందా బిక్షపతియాదవ్, ఎల్బీనగర్ మహిళా అధ్యక్షురాలు వర్కాల భాగ్యలక్ష్మి, సిద్ధం నర్సింగ్, పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

మీర్‌పేట్ కొత్త ఇన్స్‌పెక్టర్‌కు సిద్దాల బీరప్ప సన్మానం

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి శోభన్‌ను మాజీ కార్పొరేటర్, లార్డ్స్ గ్రూపు విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఉదయం పలువురితో కలిసి స్టేషన్‌కు వచ్చిన ఆయన కొత్త ఇన్స్‌పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శరణ్ బసప్ప, కరుణాకర్ యాదవ్, శ్రీశైలం, మహేశ్, బాలు, సిద్దాల మహేష్ ,పలువురు పాల్గొన్నారు.

సిద్దాల లార్డ్స్ బీరప్ప ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం